




21 అడుగులకు చేరిన 'రాళ్లపాడు' నీటిమట్టం

ప్రజాశక్తి - లింగసముద్రం

రాళ్లపాడు ప్రాజెక్టు నీటిమట్టం 21 అడుగులకు చేరింది. శనివారం రాత్రి ప్రాజెక్టులోకి నీటి ప్రవాహం పెరగడంతో 10.30లకు రాళ్లపాడు నీటి మట్టం 21 అడుగులకు చేరడంతో ప్రాజెక్టు డి.ఈ వెంక టేశ్వర్లు,ఏ.ఈ చంద్రమౌళి, ప్రాజెక్టు సిబ్బంది 3వ నెంబరు గేటును అరడుగు ఎత్తి నీటిని మన్నేరుకు విడుదల చేశారు. ఆదివారం ఉదయం 7 గంటల ప్రాంతంలో ప్రాజెక్టులోనికి నీటి ప్రవాహం తగ్గడంతో గేటును దించారు. ఆదివారం సాయంత్రానికి ప్రాజెక్టులో 21అడుగుల నీటిమట్టం ఉందని, ఎగువ ప్రాంతం నుంచి నీటి ప్రవాహం లేదని అధికారులు తెలిపారు.




రాజకీయ సుడిగుండాలు..!


రాజకీయ చరిత్రలో 2024 నిచిలి పోతుంది. ఎవరూ ఊహించని రాజకీయ పరిణామాలు ఈ ఏడాది కాలంలో నడిచాయి. 2019 ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించిన వైసిపి, 2024 ఎన్నికల్లో ఘోర ఓటమిని చవిచూసింది. టిడిపి గతంలో ఎన్నడూ చూడని విజయనాన్ని సొంతం చేసుకుంది. అనేక మంది రాజకీయ నేతలకు ఈ ఎన్నికలు చివరవి. ఎన్నికల పరిణామాలతో అనేక రాజకీయ మార్పులు చవిచూశాయి. సిపిఎం ప్రజా సమస్యలపై పోరాటాలు కొనసాగించింది. 2024 ఏడాది రాజకీయంగా అనేక పాఠాలు, గుణపాఠాలు నేర్పాయి.

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు జిల్లా రాజకీయ చరిత్రలో ఈ ఏడాది ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. జిల్లాలో గట్టిపట్టున్న వైసిపి ప్రజాగ్రహానికి గురైంది. 2019 ఎన్నికల్లో 10మంది ఎంఎల్ఎలు, ఇద్దరు ఎంపిలతోపాటు అన్ని పదవులు వైసిపి సొంతం చేసుకుంది. జగన్మోహన్‌రెడ్డిపై నమ్మకంతో ప్రజలు ఓట్లు చేశారు. ఐదేళ్ల కాలంలో సంక్షేమానికి పెద్ద పీటవేసినా, అభివృద్ధి విజయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. కార్మికులు, ఉద్యోగులు, యువకులు, అన్ని రకాల వర్గాల ప్రజలు వైసిపి ప్రభుత్వంపై అగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ విజయం సాధిస్తామని గట్టినమ్మకంతో ఉన్న వైసిపికి ప్రజలు గట్టిగానే తీర్పుఇచ్చారు. టిడిపి నాయకులు ఊహలకు అందని విజయం సొంతం చేసుకున్నారు. వైసిపిలో గెలిచిన నాయకులు

వైసిపికి బిగ్ షాక్.. టిడిపికి ఉత్సాహం - చరిత్రలో ఎరుగని విజయం





టిడిపిలోకి జంప్ అయ్యారు.నెల్లూరు రూరల్, ఉదయగిరి, వెంకటగిరి ఎంఎల్ఎలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి టిడిపిలో చేరారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి టిడిపిలో చేరారు. ముగ్గురు నాయకులు మళ్లీ ఎంపి, ఎంల్ఎలుగా గెలిచారు.కొత్తగా రాజకీయాల్లో వచ్చిన నాయకులు ఎంఎల్ఎలుగా ఈ ధపా గెలిచారు. కందుకూరు నుంచి ఇంటూరు నాగేశ్వరావు, ఉదయగిరి నుంచి కాకర్ల సురేష్, కోవూరు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కావలి కావ్య కృష్ణారెడ్డి, కొత్తగా ఎంఎల్ఎలుగా గెలిచారు. ఈ ఎన్నికలు ఆనం రామానా రాయణరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, చివరిగా చెప్పవచ్చు.. 2024 సంవత్సరం టిడిపికి రాజకీయంగా కలిసి వచ్చింది.

2024 రాజకీయ రివ్యూ

వైసిపికి పీడ కలగా మిగిలింది.

డబ్బుచుట్టే రాజకీయాలు...!

2024 ఎన్నికల్లో డబ్బు ఏరులా పారింది. టిడిపి, వైసిపి నాయకులు వేల కోట్లు ఖర్చు చేశారు. ఒక్కో నియోజకవర్గంలో సుమారు రూ 100 నుండి రూ 150 కోట్లు ఖర్చు చేశారు. రాజకీయాలు, ఎన్నికలంటే కేవలం డబ్బు అన్న చందంగా ఈ ఎన్నికలు జరిగాయి. ప్రజలు పోరాటాలు, త్యాగాలు, వంటి విషయాలను పట్టించుకోకుండా కేవలం డబ్బుతోనే రాజకీయాలు అన్నట్లుగా వ్యవహరించారు. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో ఇంత ఖరీదైన ఎన్నికలు ఎప్పుడు ,ఎవ్వరూ చూడలేదు. కొందరు డబ్బులు ఖర్చుపెట్టినా ప్రజలు ఓట్ల మాత్రం ఎ వరికి అనుకూలంగా వేసుకోవాలో అలానే చేశారు., ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి భారీ గెలిచారు. మెజార్టీలు భారీగానే వచ్చాయి.



అధికారులు,నాయకులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఇంటూరి

తూము పనులు పరిశీలన

ప్రజాశక్తి - లింగసముద్రం

రాళ్లపాడు ప్రాజెక్టు కుడి కాలువ తూము వద్ద జరుగుతున్న పనులను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరు నాగేశ్వరరావు పరిశీలించారు. ఆదివారం మధ్యాహ్నం ఆయన ప్రాజెక్ట్ వద్దకు వచ్చి అధికారుల ద్వారా వివరాలు తెలుసుకున్నారు.కుడి కాలువ తూము షట్టర్ ను తొలగించేందుకు పనులు ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ షట్టర్ తొలగించే పనులు పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. గత కొన్ని రోజుల నుండి తీవ్రంగా ఇబ్బంది పెట్టిన సమస్యను పరిష్కరించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీటిని అందించేలా చూడాలన్నారు. ఎస్ ఈ వరలక్ష్మి, ప్రాజెక్టు డీఈ లు వెంకటేశ్వర్లు, మధుసూదన్ , ఏఈలు చంద్రమౌళి,మనోహర్,నవీన్,మండల తెలుగు యువత అధ్యక్షులు అడపా రంగయ్య, తెలుగుదేశం నాయకులు సోంపల్లి మనోహర్, బింకం శేషయ్య,బొలినేని రమణయ్య,జంపాల శివప్రసాద్ ఉన్నారు.

31న పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

ఈనెల 31న పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు ఎంపిడిఒ వై వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక రోజుముందే పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి : సిపిఎం



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-కందుకూరు : సిపిఎం సభ్యుల విస్తృత స్థాయి సమావేశం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఎం మల్లికార్జునరావు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ 2025 ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో నెల్లూరులో సిపిఎం రాష్ట్ర మహాసభలు జరుగుతు న్నాయన్నారు. రాబోయే రోజుల్లో సిపిఎం పార్టీ ప్రజా సమస్యలపై తీసుకుని కార్యక్రమాల్ని ఈ రాష్ట్ర మహా సభల్లో చర్చిస్తారని తెలిపారు. అదేవిధంగా 30న అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ జరిగే నిరసనలను జయప్రదం చేయాలన్నారు. . సిపిఎం సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య మాట్లాడుతూ సిపిఎం శ్రేణులు ప్రజలకు దగ్గరగా ఉంటూ వారిలో చైతన్యం నింపాలన్నారు. ఇంకా . సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్ ఏ గౌస్ మాట్లాడారు. సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఎస్ కె మున్వర్ సుల్తానా, సుందరయ్య నగర్ శాఖ కార్యదర్శి ఎస్.కె మల్లిక, జనార్ధన కాలనీ శాఖ కార్యదర్శి ఎం పద్మ ,పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల కోటేశ్వరరావు, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు టి వెంకట్రావు ఎస్ పవన్ కుమార్ డి ఎం రాయుడు పాల్గొన్నారు.



తోటపల్లి గూడూరు మండలంలో..

తోటపల్లిగూడూరు :2025 ఫిబ్రవరి 1,2,3 తేదీలలో నెల్లూరులో నిర్వహించనున్న సిపిఎం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 27వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పిలుపునిచ్చారు.సిపిఎం టి పి గూడూరు మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, సిపిఎం మండల కమిటీ సభ్యులు మారుబోయిన రాజాల అధ్యక్షతన, గూడ్స్ షెడ్ ముఠా వర్కర్స్ మరియు శాఖ సభ్యులు, ఆటో వర్కర్స్ ఆధ్వర్యంలో ఆదివారం నరుకూరు సెంటర్లో ఇంటింటి ప్రచారం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మండల కమిటీ సభ్యులు మోచర్ల రాధయ్య, కందిపాటి రమణమ్మ, అజ్మా పడుగుపాడు రైల్వే గూడ్స్ షెడ్ ముఠా వర్కర్స్ వేగూరు శంకరయ్య, నాశిన గోపి, అన్నం పరశురామయ్య, నాశిన హరీష్, పెద్దబ్బయ్య, నరకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశన పరశురామయ్య, ట్రెజరర్ శివ, తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరా పర్యవేక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు :నగర వ్యాప్తంగా ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకుల ద్వారా అందిస్తున్న మంచినీటి సరఫరా పరిశుద్ధంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని ఇరిగేషన్, ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు. సంగం మండలం మహమ్మదాపురంలోని మంచినీటి శుద్ధి కేంద్రాన్ని అధికారులతో కలిసి కమిషనర్ ఆదివారం పరిశీలించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు

స్థానిక టిడిపి కార్యాలయంలో ఆదివారం పట్టణ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఆర్యవైశ్య నాయకులు ఎంఎల్ఎను సత్కరించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు మోదడుగు వెంకటేశ్వర్లు, కొత్తూరి వెంకట సుధాకర్, మాజీ కౌన్సిలర్ చీదెళ్ళ పిచ్చయ్య, మాజీ కౌన్సిలర్ ముచ్చెల్లి ఉమామహేశ్వరరావు, పబ్బిశెట్టి వరదరాజా,నవ్య శ్రీనివాసరావు, మురారిశెట్టి వెంకట సుబ్బారావు ఉన్నారు.

పలువురు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-కందుకూరు

స్థానిక టిడిపి కార్యాలయంలో పట్టణంలో 5వ వార్డుకు చెందిన వైసిపి నాయకులు చనమాల శ్రీధర్, 18 వ వార్డుకు చెందిన సయ్యద్ మూస ఆధ్వర్యంలో పలు కుటుంబాల వారు వైసిపికి రాజీనామా చేసి ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఆదివారం టిడిపిలో చేరారు. ఇంటూరి మాట్లాడుతూ టిడిపిలో గెలుపు కోసం కష్టి చేసిన నాయకులను, కార్యకర్తలను మరచిపోనన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతిదీ షేక్ రఫీ, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పులి నాగరాజు, పార్టీ నాయకులు పొడపాటి నరసింహం, శ్యామ్, నూక తోటి క్రాంతి మరి ఉన్నారు.



నరసింహం మృతి తీరని లోటు : బిటిఎ

ప్రజాశక్తి-కందుకూరు

బిటిఎ రాష్ట్ర నేత దార్ల నరసింహం అకాల మరణం బహుజనోద్యమానికి తీరని లోటు అని బిటిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ అన్నారు. ఆదివారం కందుకూరు శ్రీనగర్ కాలనీలో జరిగిన దార్ల నరసింహం సంస్మరణ సభలో చిట్టేటి రమేష్ పాల్గొని మాట్లాడారు. ఇంకా .బహుజన కెరటాలు వ్యవస్థాపకుడు పల్నాటి శ్రీరాములు మాట్లాడారు. దార్ల నరసింహం స్మృతిలో మిత్రులు ప్రచురించిన బౌద్ధ ధర్మం పుస్తకాన్ని ప్రముఖ బుద్ధిష్టు పుల్లయ్య, గాండ్ల హరిప్రసాద్ ఆవిష్కరించారు. ఎం.ఇ.ఓ లు బండి గోవిందయ్య , మల్లికార్జున రావు, మాధవరావు , బిటిఎ నేతలు కళ్లగుంట మోహనరావు, పర్రె వెంకటరావు, పల్లం వేణుగోపాల్, ఆదినారాయణ, మాల్యాద్రి ,లక్ష్మయ్య , ప్రసాద్, మణి సుబ్బు, ఏల్చూరి మాధవరావు, మద్దిరాల మాధవరావు,వలేటి మాలకొండయ్య , వెంకట్రావు, మాల ఉద్యోగుల సంఘం నాయకులు అశోక్ బాబు, శ్రీరాములు , యరమాల జనార్ధన్, దమ్ము థామస్ ఉన్నారు.

ఎంపిడిఒపై దాడి హేయం

ప్రజాశక్తి-నెల్లూరు :అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపిడిఒ జవహర్ బాబు పై జరిగిన భౌతిక దాడిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ ఖండించింది. ఆదివారం నగరంలోని ఏపిజిఈఏ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఏపిజిఈఏ జిల్లా అధ్యక్షులు బి సుధాకరరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణ కుమార్ మాట్లాడారు. ఏపిజిఈఏ నగర అధ్యక్షులు బి. కిరణ్ కుమార్,సచివాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్‌కె బషీర్, ఇందుకూరుపేట తాలూకా అధ్యక్షులు యం.నారాయణ రెడ్డి కోవూరు తాలూకా ఉపాధ్యక్షులు టీ. దశరథరామిరెడ్డి ఉన్నారు.

స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయండి : యుటిఎఫ్

ప్రజాశక్తి-నెల్లూరు :జనవరి 5 నుంచి 8వ తేదీ వరకూ కాకినాడలో జరిగే యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదంచేయాలని రాష్ట్ర కార్యదర్శి ఎన్. నవకోటేశ్వరావు పేర్కొన్నారు. ప్రచార జాత జరిగింది. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.వి. శేషులు,జీవి చలపతి శర్మ జిల్లా కార్యదర్శి ఎస్‌కె. ఖాజావలి, కార్యకర్తలు వెంకటేశ్వర్లు మోహన్ రావు మనోహర్ పాల్గొన్నారు.

వ్యక్తి దారుణ హత్య

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని ప్రధాన రైల్వే స్టేషన్‌కు సమీపంలో ఓ వ్యక్తి దారుణంగా హత్యకు గురైయ్యాడు. గుర్తు తెలియని వ్యక్తులు రోకలి బండతో ఆ వ్యక్తి తలపై బలంగా దాడి చేయడంతో తీవ్రరక్తస్రావం కావడంతో మృతి చెందినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మీతుడు బుట్టలు అల్లి అమ్ముకొనే వ్యాపారస్తుడిగా పోలీసుల ప్రాథమిక విచారణలో నిర్ధారణ అయింది. పోలీసులు సమగ్ర దర్యాప్తు చేపట్టారు.



3 నుంచి రంజన్ మిశ్రా పర్యటన

ప్రజాశక్తి-నెల్లూరు

షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన వన్ మాన్ కమిషన్ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా జనవరి 3, 4 తేదీలలో జిల్లాలో పర్యటించనున్నట్లు కలెక్టర్ ఓ ఆనంద్ తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ ఓ ప్రకటన విడుదల చేశారు.

ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని తూర్పు పడమర ప్రాంతాలను కలిపేలా రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి కష్టి చేస్తున్నట్లు నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. సోమవారం స్టోన్ హౌస్ పేటలోని పాండురంగ అన్నదాన సమాజంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి సంధ్య , కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డిని ఆర్యవైశ్యులు ఘనంగా సత్కరించారు.కోటంరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. తన పొలిటికల్ కెరీర్లో ఆర్యవైశ్యుల సహకారం మరువలేనిదన్నారు. స్టోన్‌స్ పేటను పొట్టి శ్రీరాములు నగర్ గా మార్చాలని మొదట్లో తానే ప్రతిపాదన తీసుకొచ్చానని, దానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.. నగరంలో తూర్పు పడమర ప్రాంతాలను కలిపేలా రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి నుడా తరుపున కష్టి చేస్తానన్నారు. ఆర్యవైశ్య ప్రముఖులు భోగనాథం కిషోర్, పెసల నరసింహస్వామి, భవనాసి సురేష్ బాబు, షణ్ముఖరావు ఉన్నారు.



మాట్లాడుతున్న కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి



మాజీ ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డిని ఆహ్వానిస్తున్న సిపిఎం జిల్లా నాయకులు

'ఆదాల'కు సిపిఎం ఆహ్వానం

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైసిపి పరిశీలకులు ఆదాల ప్రభాకర్‌రెడ్డిని వచ్చే ఏడాది ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో నగరంలో జరగనున్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలకు హాజరు కావాలని సిపిఎం జిల్లా కమిటీ ఆహ్వానించింది. ఆదివారం ఆయన కార్యాలయంలో ఆదాల ప్రభాకర్‌రెడ్డిని కలిసి ఆహ్వానించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఎం మాజీ జిల్లా కార్యదర్శి చంద్ర రాజగోపాల్, జిల్లాదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, కే అజయ్ కుమార్, సీనియర్ నాయకులు పి చంద్రారెడ్డి, పులిగండ్ల శ్రీరాములు ఉన్నారు.

మహాసభల జయప్రదం కోరుతూ విస్తృత ప్రచారం



ఎన్‌టిఆర్ నగర్‌లో..

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలో వచ్చే ఏడాది ఫిబ్రవరి 1 2 3 తేదీల్లో జరిగే సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక 11వ డివిజన్ పరిధిలోని ఎన్‌టిఆర్ నగర్‌లో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి. సూర్యనారాయణ, నగర కమిటీ సభ్యులు ఆవుల పెంచలయ్య మాట్లాడారు. పుచ్చలపల్లి సుందరయ్య కాలనీ, రామచంద్రారెడ్డి నగర్,మన్సూర్ నగర్, భగత్ సింగ్ కాలనీ, మాలకొండ రెడ్డి నగర్, జనార్దన్ రెడ్డి కాలనీ మొదలగు అనేక ప్రాంతాలు సిపిఎం పార్టీ పోరాటాల వల్ల ఏర్పడ్డాయని గుర్తు చేశారు. సిపిఎం నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్, శాఖ కార్యదర్సులు గడ్డం శ్రీనివాసులు రెడ్డి,మట్టిపాటి శ్రీనివాసులు, లోకేష్ స్థానిక నాయకులు బాబు, పసుపులేటి మల్లికార్జున, రామిశెట్టి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, కొమరగిరి సుబ్బారావు, గోపాల్,శేషయ్య, సాయి గణేష్, ప్రవీణ్, బాబి, ప్రణీత్ , జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

17వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో

సిపిఎం రాష్ట్ర మహాసభల నిర్వహణను పురస్కరించుకోని ఆదివారం 17 డివిజన్ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు ఒక్కరోజు నిధి వసూళ్ల కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు ,రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య , వీర్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.



సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

అగ్రి గోల్డ్ బాధితులసమస్యకు రాష్ట్ర ప్రభుత్వం వచ్చే ఏడాది ఫిబ్రవరి చివరి నాటికి ఒక శాస్త్రీయమైన పరిష్కరం చూపాలని, లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ సమావేశాలను పురస్కరించుకోని రాష్ట్ర వ్యాప్తంగా మరో మారు అగ్రి గోల్డ్ బాధితులు ఆందోళన చేపట్టనున్నట్లు అగ్రి గోల్డ్ కస్టమర్స్ , ఏజంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముప్పాళ్ల నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం నగరంలోని సిపిఐ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దామా అంకయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.తిరుపతిరావు, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి బి.వి.చంద్రశేఖర్, పి.శివరామకృష్ణ, జి.వి. ప్రసాదరావు మాట్లాడారు.

ముందస్తు అడ్మిషన్లు సరికాదు : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు

పది పరీక్షలు పూర్తి కాకపోయినప్పటికీ జిల్లాలో కొన్ని కళాశాలల యాజమాన్యాలు ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని, ఇటువంటి చర్యలకు పాల్పడుతున్న కళాశాలల యాజమాన్యాలపై ఆర్ఐఒ చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం ఈ మేరకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఒక ప్రకటనను పత్రికలకు విడుదల చేసింది. ఏ కాలేజీలో ముందస్తు అడ్మిషన్లు ప్రారంభించాయో వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఆ కాలేజీలు గుర్తింపును రద్దు చేసే విధంగా చూడాలని డిమాండ్ చేశారు.

రహదారి అస్తవ్యస్తం

పజాశక్తి-కందుకూరు

జాతీయ రహదారి కాంట్రాక్టర్ నిర్వాకం వల్ల పొలాలకి వెళ్లే దారి నడవడానికి వీలుకాని పరిస్థితి ఎర్పడందని వెంకటాద్రి పాలెం నివాసి జుల్లెలమూడి వెంకటేశ్వర్లు తెలిపారు. కాకుటూరు గ్రామ రెవెన్యూ పరిధిలో వెంకటాద్రి పాలెం గ్రామ వాస్తుల కు పొలం ఉంది.ఆ పొలాన్ని ప్రస్తుత 167బి హైవే నిర్మిస్తున్న కాంట్రాక్టర్ కొని దాదాపు 20 ఎకరాల పై చిలుకు విస్తీర్ణం లో 30 నుంచి 50 అడుగులు లోతు పతులు తీసి మట్టిని హైవే నిర్మాణానికి తతరలిస్తున్నారన్నారు. పెద్ద లారీలు ఆ పొలాల దారుల్లో వెల్లడం వల్ల రైతులు పొలాలకు వెళ్లలేకపోతున్నారన్నారు. హైవే నిర్మాణదారులకు చెప్పిన కూడా పట్టించుకోవడం లేదన్నారు. సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



బాబు హామీలను విస్మరించారు.. కాకాణి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

సిఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలు మరిచిపోయారని, జగన్‌మో హన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేపట్టిన పథకాలు కాపా కొట్టి కాలం గడుపుతున్నారని మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్దన్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం జిల్లా కార్యాయలంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఆరునెలల్లో అన్నదాత సుఖీభవ, పంటల బీమా,కరువు సాయం, సున్నా వడ్డీ రాయితీ, రైతులకు ఈ ఆర్థిక సంవత్సరంలో చంద్రబాబు నాయుడు సుమారు రూ 12, 563 కోట్లు బకాయిలు న్నాయన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఏ మాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. చంద్రబాబు నాయుడు కాపీ కాట్ అని ఇతరుల ఆలోచనలు వాడుకుంటారు. తప్ప తాను స్వయంగా ఏ పథకాలు తీసుకురాలేదని అధికారంలోకి రాక ముందు రైతులకు ఎన్నో హామీలు ఇచ్చారని అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలేవి నెరవేర్చలేదని ముఖ్యంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు వైసిపి ప్రభుత్వం లో ఆర్‌బికె ద్వారా విత్తనం నుండి విక్రయం వరకు అనే పద్ధతి లో రైతులకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించారని నాలుగేళ్ల కాలంలో రూ 33 వేల కోట్ల పైన రైతులకు సహాయం అందించారన్నారు.

చంద్రబాబు ఎన్నికలకు ముందు రైతులకు రూ 20వేలు రుణ సహాయం అందిస్తానని చెప్పారని ఈ ప్రకారం రూ 55 లక్షల కుటుంబాలకు రూ 10 వేల కోట్ల పైన ఆర్థిక సహాయం అందించాలని కానీ అది అమలు చేయడం లేదని, ముఖ్యంగా వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందించారని విద్యుత్ అడిగితే రైతులను కాల్చి చంపిన చరిత్ర చంద్రబాబు నాయుడుది అని గ్రామాలకు వెళ్ళినప్పుడు రైతులు తాము మోసపోయామని ఎన్నికల ముందు చంద్రబాబు చెప్పిన మాటలు ఏవి అమలు చేయడం లేదని కాబట్టి చంద్రబాబు రైతులను మోసం చేశాడని ఇదేకాక లక్ష కోట్లతో రాజధాని అభివద్ధి చేస్తా అని చెప్తున్నాడు కానీ రైతులను ఆదుకుంటానని చంద్రబాబు చెప్పడం లేదని ప్రధానంగా ఎన్నికలకు ముందు కరెంటు చార్జీలు పెంచను అని సభల్లో బహిరంగంగా చెప్పిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపే విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచారని రాజకీయ కక్ష సాధింపులతో అక్రమ కేసులు పెడుతున్నారని కాకాని గోవర్ధన్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై తీవ్ర విమర్శలు చేశారు. .



మీడియాతో మాట్లాడుతున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి

జగన్ అత్యంత అవినీతిపరుడు : సోమిరెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

దేశంలోనే అత్యంత అవినీతిపరుడు మాజీ సిఎం జగన్‌మో హన్‌రెడ్డి అని సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఏర్పాటు చేశారు. అవినీతిలో ఇంటర్నేషనల్ స్థాయికి ఎదిగిన జగన్‌మోహన్‌రెడ్డి ఏపీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ చరిత్రలోనే జగన్ రెడ్డిలా అవినీతికి పాల్పడిన ముఖ్యమంత్రి మరోకరు లేరన్నారు. తన పాలనలో విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసిన వారే మళ్లీ ఇప్పుడు ధరలు పెరిగాయని ధర్నాల పేరుతో రోడ్డెక్కడం సిగ్గు చేటు అన్నారు. సిఎంగా జగన్ రెడ్డి రూ.1.29 లక్షల కోట్ల భారాన్ని విద్యుత్ సంస్థలపై మోపి మొన్న ఇంటికి పోయారన్నారు. ఐదేళ్లలో 10 సార్లు విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్ల భారాన్ని మోపారన్నారు. 2014లో చంద్రబాబు నాయుడు సీఎంగా బాధ్యతలు చేపట్టేనాటికి 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ లోటు రాష్ట్రంలో ఉందన్నారు. దాని నుండి బయటపడడంతోపాటు, ప్రజలపై భారాలు పడకుండా ఎలా చేయాలనే విషయంపై ఆలోచన చేస్తున్నారన్నారు,. 2019లో చంద్రబాబునాయుడు అధికారం కోల్పోయే నాటికి లోటును అధిగమించి సర్ ప్లస్ కు తెచ్చాన గొప్ప పరిపాలన దక్షత మా నాయకుడు సొంతం అన్నారు. జగన్ రెడ్డి తాను చేసిన పాపాలను మరో 30 ఏళ్లు ప్రజలు భారాలు అనుభవించాల్సి వస్తుందన్నారు.

7 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ను యూనిట్ రూ.2.49 కొనుగోలు చేసేలా సెకీతో ఒప్పందం చేసుకున్నారని విమర్శించారు. అదే సమయంలో గుజరాత్ ప్రభుత్వం రూ.1.99కే అగ్రిమెంట్ చేసుకుందని గుర్తు చేశారు.



మీడియాతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోమన్‌రెడ్డి

క్రైం కార్నర్

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెం ముస్లిం కాలనీలో ఓ వ్యక్తి శనివారం రాత్రి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. ఆత్మకూరు ఎస్ఐ జిలాని తెలిపిన వివరాల మేరకు.. బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని గ్రామానికి చెందిన ప్రశాంత్ కుమార్(29) గత ఐదు సంవత్సరాల క్రితం మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెం ముస్లిం కాలనీలో నివాసముంటున్నారు. ఆటో నడుపుకుంటూ జీవిస్తున్న అతను తన భార్య వెంగమ్మ ఎవరితో ఫోన్‌లో మాట్లాడుతున్నావని ప్రశ్నించడంతో మనస్తాపం చెంది, ఇంట్లో చున్నితో ఉరేసుకున్నాడు. గమనించిన స్థానికులు ఆత్మకూరు జిల్లా వైద్యశాలకు తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుని తండ్రి పిర్యాదు మేరకు కుటుంబ కలహాలతో లేక అనారోగ్య కారణాల వల్ల తన కుమారుడు ఉరేసుకుని మృతి చెందినట్లు తెలిపారన్నారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి



ప్రజాశక్తి-కోవూరు
ఎవరికి ఎటువంటి అనుమానం రాకుండా పేకాట ఆడుతున్న స్థావరంపై కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ ఆదివారం మెరుపు దాడులు నిర్వహించారు. మండలంలోని పెద్ద పడుగుపాడు, ఎన్టీఆర్ మిక్సడ్ కాలనీ దగ్గరలో ఉన్న ఒక గృహంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం తెలుసుకొన్నారు. వివరాల మేరకు.. పేకాట జరుగుతున్న సమాచారాన్ని నెల్లూరు రూరల్ డిఎస్‌పి ఘట్టమనేని శ్రీనివాసరావుకు తెలపడంతో ఆయన సూచన మేరకు కోవూరు సిఐ వి.సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కోవూరు ఎస్ఐ వై.రంగనాథ్ గౌడ్ వారి సిబ్బందితో కలసి పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ.1,72,580 నగదు, 1 కారు, 4 మోటర్ సైకిళ్లు, 7 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రంగనాథ్ గౌడ్ మాట్లాడుతూ కోవూరు మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడిన వారిపై కఠినమైన చట్ట పరంగా చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు.

పేకాటరాయుళ్లు అరెస్ట్



ప్రజాశక్తి-కావలి
కావలి రూరల్ పోలీస్ స్టేషన్ సిఐ జి.రాజేశ్వరరావు ఉత్తర్వుల మేరకు కావలి రూరల్ ఎస్ఐ తిరుమల రెడ్డి, వారి సిబ్బందితో కలిసి కావలి మండలం, కొండాయ్యగారిపాలెం గ్రామములో పోలేరమ్మ గుడి పక్కన నలుగురు పేకాట ఆడుతుండగా వారిని పట్టుకుని, వారి వద్ద నుండి రూ.1280 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఎక్కడైనా గ్రామాలలో పేకాట, కోడిపందేలు ఆడుతున్నట్లు, గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే తెలియజేయాలని రూరల్ సిఐ జి.రాజేశ్వర రావు తెలిపారు.



ఘర్షణలో గాయపడిన చికిత్స పొందుతున్న మల్యాద్రి

రాళ్లపాడులో ఘర్షణ

- ఇరు వర్గాలకు గాయాలు

ప్రజాశక్తి-లింగసముద్రం
రాళ్లపాడు గ్రామంలో వివాదాస్పద స్థల వివాదంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగి పలువురికి గాయాలైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని పెంట్రాల పంచాయతీ పరిధిలోని రాళ్లపాడు గ్రామంలో గత కొన్ని రోజులుగా స్థల వివాదం జరుగుతుంది. ఆదివారం ఓ పార్టీకి చెందిన కొందరు ఆ స్థలాన్ని ట్రాక్టర్‌తో దున్నడంతో, గ్రామంలోని మరో పార్టీ వారు ఆ స్థలానికి ఎందుకు దున్నారని అడిగారు. దాంతో రాత్రి 8గంటల ప్రాంతంలో రెండు వర్గాలు కర్రలు, రాళ్లతో కొట్టుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ఘర్షణలో వైసిపి సానుభూతిపరులు ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు ఒకరికి గాయాలయ్యాయి. గాయాలైన వారిని కందుకూరు ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామంలోకి వెళ్లి పరిస్థితిని సమీక్షిస్తూ పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు.

డివైడర్ ఢీకొని యువకుడు మృతి

ప్రజాశక్తి-కోవూరు
స్థానిక వేగూరు కాలువ సమీపంలో మినీ జాతీయ రహదారి పనులు అసంపూర్తిగా ఉండడంతో నెల్లూరు నుంచి కోవూరుకు మోటార్‌సైకిల్లో వస్తున్న ఓ యువకుడు ఈ గుంతల కారణంగా అదుపు తప్పి డివైడర్ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున పడుగుపాడులో చోటు చేసుకుంది. కోవూరు పోలీసుల సమాచారం మేరకు.. కోవూరు పంచాయతీలోని జంగంపేట ప్రాంతానికి చెందిన తంబి సాయి వినీత్ (26) సంగీతం బ్రాస్ బ్యాండ్ వాయిస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ మేరకు ఆదివారం తెల్లవారుజామున పనులు ముగించుకుని కోవూరుకు వస్తుండగా అదుపు తప్పి డివైడర్ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు. ఈ మేరకు సంఘటనా స్థలాన్ని కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు.

ఆటోను ఢీకొన్న బైక్

ప్రజాశక్తి-సంగం
ఆటోను బైక్ ఢీకొన్న ఘటన ఆదివారం మండలంలోని తరుణవాయి వద్ద జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. వివరాల మేరకు.. దువ్వూరులో వరినాట్లకు వెళ్లి చెన్నవరప్పాడు గ్రామానికి కూలీలతో వెళుతున్న ఆటోను వెనకవైపు నుండి వేగంగా వస్తున్న బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో బోల్తాపడటంతో ఆటోలో ఉన్న నలుగురు కూలీలకు తీవ్ర గాయాలు కాగా, సుమారు ఏడుగురు కూలీలకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు వెంటనే 108 వాహనంలో ఆత్మకూరు, బుచ్చిరెడ్డిపాలెం ప్రభుత్వ వైద్యశాలలకు తరలించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
సాంబశివ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత, నిత్యాన్నదాత కంచి పరమేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలో ఆదివారం భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను నడుమ ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తూర్పు వీధి అలగానంద స్వామి ఆలయ సమీపంలో రైస్ మిల్లు ఆవరణంలో ఉదయం 9 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. తొలుత నిర్వాహకులు కంచి పరమేశ్వర్ రెడ్డి దంపతులు సేవాసమితి నిర్వాహకులు పలువురు మహిళలతో కలిసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిత్యాన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగింటి సాంప్రదాయ ఆటలను స్త్రీ పురుషులకు నిర్వహించి అందరిలో పండుగ విశిష్టతను తెలియజేసేందుకే ఇలాంటి సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండవ సంవత్సరం కూడా రెట్టింపు ఉత్సాహంతో సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలను నిత్యాన్నదాత కంచి పరమేశ్వర రెడ్డితో పాటు సిఐ గంగాధర్, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, కౌన్సిలర్ బుజ్జిరెడ్డి, వంద్ర వెంకటసుబ్బరాయలు తదితరులు పోటీలను ప్రారంభించారు. మహిళలకు ముగ్గుల పోటీలు, సూదిదారం పరుగు, ముగ్గుల పోటీలు, కోలాటం, లెమన్ స్పూన్ రన్ వంటి క్రీడాపోటీలతో పాటు పురుషులకు కుస్తీపోటీ, కర్రసాము నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పట్టణంలోని ప్రజలు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

కార్మికులకు వేతనాలు పెంచాలి

ప్రజాశక్తి-కావలి



మాట్లాడుతున్న సిఐటియు నేత పసుపులేటి పెంచలయ్య

మున్సిపల్‌లో ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచాలని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న జిఒ నెంబర్ 36 ప్రకారం జీతాలు చెల్లించాలన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు ప్రస్తుతం రూ.15వేలు మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. జీతాలు తక్కువ, పనిభారం ఎక్కువ అని అన్నారు. ప్రమాదకరమైన విధులు నిర్వహిస్తూ పట్టణ ప్రజల అవసరాలు తీరుస్తున్నారన్నారు. కరోనా కష్టకాలంలో కూడా పనులు చేశారన్నారు. ఇంజనీరింగ్ కార్మికుల శ్రమను గుర్తించాలన్నారు. వారికి పనిముట్లు, కిట్లు, వాహన మరమ్మతులు, చట్టబద్ధమైన సెలవులు తదితర సమస్యలు పరిష్కారం కావడం లేదని తెలిపారు. ప్రభుత్వాలు మారుతున్న వీరి సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కూడా లేకుండా పోతుందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలన్నింటినీ పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సమావేశంలో సిఐటియు నాయకులు బి.కృష్ణయ్య పాల్గొన్నారు. అనంతరం ఇంజనీరింగ్ కార్మికుల కమిటీ ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా వై.ఏసుదాసు, సెక్రటరీగా డి.శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీగా ఎస్.ప్రభాకర్, కమిటీ సభ్యులుగా కె.పుల్లయ్య, ఎం.సత్య నారాయణ, ఎం.శివ ప్రసాద్, పి.మదన్ మోహన్‌లను ఎన్నుకున్నారు.

ఉచిత మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి-బిట్రగుంట



వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్‌లు

బోగోలు మండలంలోని విశ్వనాథరావుపేట పంచాయతీలో అక్షయ ఉమెన్ అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ వారి ఆధ్వర్యంలో విజయవాడ గన్నవరంకు చెందిన డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోని గ్రహణ మొర్రి ఉన్న వాళ్లకు ఆదివారం డాక్టర్లు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, సర్పంచ్ గండూరి మంజుల పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ అక్షయ ఉమెన్స్ అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో గ్రహణ మొర్రీ వారికి ఉచితంగా ఆపరేషన్‌ను స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను బాలశైలజ చేయడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ఆపరేషన్‌కు ఎంపికైన వాళ్లకు జనవరి 11వ తేదీ నుండి 20వ తేదీ లోపు డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరొకసారి టెస్టులు నిర్వహించి వారికి ఆపరేషన్ చేసి ఉచితంగా మెడిసిన్‌తో పాటు ఉచిత రవాణా సౌకర్యం వసతులు కల్పిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఫ్యూచర్ ఆఫ్ స్మైల్ డాక్టర్‌లు, వార్డు సభ్యుడు చిలకా జయరాం, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



దుప్పట్లు అందజేస్తున్న దృశ్యం

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి
కావలి బ్రాహ్మణ మహాసంఘం అధ్యక్షుడు పివిఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం 20మంది యాచకులకు దుప్పట్లు, భోజనం ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు ప్రాంతీయ కార్యదర్శులు కోశాధికారి ఆర్.వి.కళాధర్ రావు, వైస్ ప్రెసిడెంట్ టి.వెంకటేశ్వర్లు గంగు చంద్రశేఖర్, గాడేపల్లి వెంకట సుబ్రహ్మణ్యం, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎం.వి.ఎస్.రాజేంద్ర కుమార్ ముఖ్య అతిథిగా డాక్టర్ దూబగుంట రవికుమార్ అయన సతీమణి, ప్రాంతీయ కార్యదర్శులు ఎస్.రవికుమార్, ఎ.రమణమూర్తి, ఎ.వి. చలపతిరావు, వి.సునీల్ కుమార్, జి వి మూర్తి పాల్గొన్నారు. తదుపరి శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో డాక్టర్ దూబగుంట భాస్కరరావు సంతాప సభను నిర్వహించారు. వారు చేసిన సేవలు గురించి అధ్యక్షులు వారి కుమారులు డాక్టర్ దూబగుంట రవికుమార్, ఆర్ వి కళాధర్, గంగు చంద్రశేఖర్, ఎం.వి.ఎస్. రాజేంద్ర కుమార్ తదితరులు వారు చేసిన సేవలు గురించి ఉపన్యసించారు.



అలరించిన 'సంయుక్త' నృత్య చిన్నారులు

ప్రజాశక్తి-కావలి
క్రిష్ణా జిల్లా, మువ్వ మండలం, కూచిపూడి గ్రామంలో కూచిపూడి కళాక్షేత్రంలో కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో కూచిపూడి పతాక స్వర్ణోత్సవాల్లో భాగంగా ఆదివారం మూడోరోజు 2వేల మంది కళాకారులతో మహాబృందం నాట్యం జరిగింది. ఈ మహాబృంద నాట్యంలో కావలి పట్టణానికి చెందిన సంయుక్త నృత్య కళా నిలయం నాట్య గురువు గంగపట్నం లిఖిత, ఆమె శిష్యులు షేక్.హసీన, సిహెచ్.మోక్షశ్రీ సాయి నిహారిక, బి.యశశ్రీ విద్య, సయ్యద్.అర్షియా, వి.లక్ష్మీ పల్లవి, రిషిత, రక్షిత, ఇ.క్రిష్ణ ప్రియ, మనస్వి, రిత్విక, జి.ఇందు ప్రియ పాల్గొని నృత్య ప్రదర్శన ఇచ్చారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సాంస్కృతిక శాఖ, టూరిజం, సినిమాటోగ్రఫీ మినిస్టర్ కందుల దుర్గేష్, మినిస్టర్, కొల్లు.రవీంద్ర, స్థానిక ఎంఎల్ఎ వరద కుమార్, క్రిష్ణ జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ, మంజు భార్గవి, కూచిపూడి నృత్య గురువులు డాక్టర్ వేదాంతం వెంకట నాగచలపతి హాజరయ్యారు.

జగన్ వల్లే విద్యుత్ భారం

ప్రజాశక్తి-ఉదయగిరి



మాట్లాడుతున్న టిడిపి మండల కన్వీనర్ సిహెచ్ బయన్న

గత వైసిపి ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన నిర్వాకం వల్లనే నేడు విద్యుత్ ఛార్జీల భారం అని మండల కన్వీనర్ సిహెచ్ బయన్న తెలిపారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం ముఖ్య నేతలు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలు విడిపోయిన అనంతరం 2014లో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన అనుభవంతో లోటు విద్యుత్‌ను 2019కి మిగులు విద్యుత్‌గా చేసిన వ్యక్తి సిఎం నారా చంద్రబాబు నాయుడు అని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం ఉదయగిరిలో వైసిపి నేతలు విద్యుత్ ఛార్జీలపై ర్యాలీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. నాడు జగన్మోహన్ రెడ్డి చేసిన పాపం నేడు విద్యుత్ ఛార్జీల భారం శాపంగా మారిందన్నారు. జగన్ అసమర్థత, విద్యుత్ సంస్థలపై పెరిగిన అప్పులు, పిటిపిఎస్, కృష్ణపట్నం థర్మల్ పోలవరం హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్ట్ జాప్యం, విద్యుత్తుకు నష్టం జరిగిందని విమర్శించారు. 5 సంవత్సరాల కాలంలో పదిసార్లు విద్యుత్తు ఛార్జీలు పెంచి మైలవరం సోలార్ ప్లాంట్‌లపై దాడి చేసి ధ్వంసం చేయడం వల్ల 7000 మెగావాట్ల విద్యుత్తు కోల్పోవడం జరిగిందన్నారు. దానివల్ల విద్యుత్ ఛార్జీల భారం పడిందా తప్ప ఇందులో రాష్ట్ర ప్రభుత్వం తప్పిదం లేదన్నారు. టిడిపి అధికారం చేపట్టిన అనతి కాలంలోనే ఎస్‌సి ఎస్‌టి బిసి కులవృత్తుల వారికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు. ఆక్వా రైతులకు ఒక రూపాయి 50 పైసలకే యూనిట్ విద్యుత్తు ఇవ్వడం జరుగుతుందన్నారు. నేడు రాష్ట్రంలో 20వేల మెగావాట్ల విద్యుత్తు సామర్థ్యం గల విద్యుత్ ప్లాంట్లను చంద్రబాబు నాయుడు ప్రారంభించారన్నారు. రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పినా వైసిపిలో ఏమాత్రం మార్పు రాలేదని మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడిన మాటలు నేతి బీరకాయలో నెయ్యి లాంటివి అని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్.రియాజ్, గండిపాలెం ప్రాజెక్టు అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, సీనియర్ నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, బొజ్జ నర్సింలు, మాజీ జెడ్‌పిటిసి వెంకటేశ్వర్లు, వెంగయ్య, బ్రహ్మారెడ్డి, చెన్నారెడ్డి, రాజా, నర్సింహులు, భాస్కర్, మధు నాయుడు, రాయుడు రామ్మోహన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గ్రంథపాలకుడు కోటేశ్వరరావు

'చదవటం - మాకు ఇష్టం'

ప్రజాశక్తి-ఉలవపాడు
స్థానిక శాఖా గ్రంథాలయంలో ఆదివారం చదవటం - మాకు ఇష్టం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పుస్తక పఠనం చేస్తున్నట్లు గ్రంథపాలకుడు డి.కోటేశ్వరావు తెలిపారు. శాఖా గ్రంథాలనియానికి అనుబంధ బి.డి సి.ఎల్ చాకిచర్లలో గ్రంథాలయంలో చదవటం - మాకు ఇష్టం కార్యక్రమం నిర్వహించాన్నారు.



గంధ మహోత్సవం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట
ఎఎస్‌పేట మండలం గండువారిపల్లి గ్రామంలోని ఖాదర్ నగర్‌లో మూడు రోజులపాటు శ్రీ హజరత్ ఖాదరవల్లీ రాహుల్ ఔలియా నాగూర్ మేరాస్వామి వారి 37వ గంధ మహోత్సవంలో భాగంగా ఆదివారం తహలీల్ పాతిహ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సయ్యద్ కాజా అలీషా బాబా మాట్లాడుతూ ఈ గంధ మహోత్సవానికి వచ్చిన భక్తులకు, గ్రామస్తులకు ఆ స్వామివారి కప ఎల్లవేళలా ఉండాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు సహకరించిన ఎస్ఐ సైదులుకు, నాయకులకు పుర ప్రముఖులకు పత్రికా విలేకరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

వ్యాయామం తప్పనిసరి

ప్రజాశక్తి-బిట్రగుంట



ప్రతిరోజు తప్పనిసరిగా వ్యాయామం చేయాలని ప్రభుత్వ ఆయుష్ వైద్య అధికారి కొర్ర చంద్రశేఖర్ పేర్కొన్నారు. బిట్రగుంట వాకర్ అసోసియేషన్ క్రీడా మైదానంలో ఆదివారం శేషాద్రి యాదవ్ ఏర్పాటు చేసిన ట్రీట్‌లో బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సర్జన్ రాజ్, బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, ప్రభుత్వ ఆయుష్ వైద్య అధికారి కొర్ర చంద్రశేఖర్ వాకర్స్ అసోసియేషన్ ఫౌండర్ కుందుర్తి శ్రీనివాసులు మాట్లాడారు. మారుతున్న కాలాన్ని బట్టి ప్రతిఒక్కరూ తప్పనిసరిగా రోజుకు 45 నిమిషాల పాటు వ్యాయామం చేయడం అవసరమని, ఆరోగ్యంగా జీవించడం కోసం ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల రోగాలు దరి చేరవు అని తెలిపారు. వ్యాయామం చేయడం వల్ల రోజంతా ఆనందంగా ఉల్లాసంగా ఉంటుందని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమని ఎంత డబ్బు ఉన్నా ఆరోగ్యం సరి లేకపోతే మనిషి జీవితం వ్యర్థం అని, వ్యాయామం యోగా వంటి చేయడం వల్ల జీవితం ఆనందంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బిట్రగుంట వాకర్స అసోసియేషన్ సభ్యులు పి.జీవన్ కుమార్, జిలాని, జనార్ధన్, మురళి, శేఖర్ బాబు, శ్యాంసుందర్, సీనియర్ జర్నలిస్టు వెంకటేశ్వర్లు, ఏనుగుల ప్రభాకర్ రెడ్డి, సుబ్బరాయుడు, ప్రభావతి, ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్‌లు గోపిశెట్టి శ్రీ హరిబాబు, మనోహర్ నాయుడు, రాజన్, రషీద్, బత్తుల రవి, బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, రైల్వే విశ్రాంతి ఉద్యోగులు, విశ్రాంతి ఆర్మీ ఉద్యోగస్తులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.



దుప్పట్లు అందజేస్తున్న విద్యార్థులు

విద్యార్థుల దాతృత్వం

ప్రజాశక్తి-సంగం
సంగంకు చెందిన హిమరవి శంకర్, నిఖిల్, రిషి, మహిధర్ అనే నలుగురు విద్యార్థులు మంచి మనసుతో తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. వారి తల్లిదండ్రులు ఇచ్చిన పాకెట్ మనీని పొదుపు చేసుకుని సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. సంగం పెన్నానది సమీపంలో ఉన్న గిరిజన కాలనీలో 50 గిరిజన కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. వివేకానందుని స్ఫూర్తితో ఈ సేవా కార్యక్రమాలు చేస్తున్నామని వారు తెలియజేశారు. మానవసేవే మాధవసేవ అని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేంద్ర రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మార్కెట్ రోడ్డుపై చిన్నచూపా..

- నిత్యం వందలాది మంది ప్రయాణం

- అవస్థలు ఎదుర్కొంటున్న వాహనదారులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మున్సిపల్ పరిధిలోని అనేక వార్డులలో ప్రజల సౌకర్యార్థం సిమెంటు రోడ్డు నిర్మించిన మున్సిపల్ అధికారులు అటు కళాశాలలకు, ఇటు కార్యాలయాలకు, మార్కెట్‌కు వెళ్లే చిన్న రోడ్డు నిర్మాణంపై చిన్నచూపు చూపిస్తున్నారు. దాంతో ఆ మార్గంలో వెళ్లే విద్యార్థులు, వాహనచోదకులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆత్మకూరు పట్టణంలోని షిరిడి సాయిరాం కళాశాల, ఈద్గా మైదానం మధ్యలో ఉన్న ఈ రోడ్డు ఆత్మకూరు ఎమ్‌డిఒ ఆఫీస్ వెనుక భాగం క్రిస్టియన్‌పేట, నారాయణరావు పేట తదితర ప్రాంతాల ప్రజలు పురపాలక సంఘ బస్టాండ్‌కు వచ్చేందుకు ఉన్న ప్రధానమైన మార్గం. నిత్యం ద్విచక్ర వాహనాలు ఆటోలు కూడా ఈ దారి వెంబడే ప్రయాణిస్తుంటాయి. ఈ వీధిలోని రోడ్డు సగం సిమెంట్ రోడ్డుగా ఏర్పాటు చేసి ఉంది. ఈ దారి గురించి అనేక పర్యాయాలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా మిగిలిన సగం రోడ్డు వేయని పరిస్థితి. సిమెంటు రోడ్డు మీదకు వెళ్లాలంటే సుమారు అడుగు వ్యత్యాసం ఉంది ఈ తేడా వల్ల ద్విచక్ర వాహనదారులు చాలా రకాల ఇబ్బందులు పడుతున్నారు. కేవలం 100 మీటర్లు మాత్రమే ప్రధాన రహదారిని కలిపేందుకు రోడ్డు మిగిలి ఉంది. లక్షలాది రూపాయలు వెచ్చించి అనేక రోడ్లను నిర్మిస్తున్న మున్సిపల్ పాలకవర్గం దృష్టిలో ఈ రోడ్డు లేకపోవడం విచారించదగ్గ విషయం. అదేవిధంగా కోటి రూపాయల వ్యయంతో పండ్లు కూరగాయలు చికెన్ మార్కెట్‌ను ఏర్పాటు చేశారు. మార్కెట్ నుండి ఆత్మకూరు పట్టణ ప్రధాని రహదారిని కలుపుతూ కూడా ఒక రోడ్డు మరొక 150 మీటర్ల దూరం మాత్రమే ఉన్నది ఈ రోడ్డుకు మార్కెట్‌లోకి ప్రవేశించేందుకు ఒక అడుగు వత్యాసం ఉంది. ఈ రోడ్డు నుంచి వాహనాలు వెళ్లేందుకు ఈ అడుగు వ్యత్యాసం ఇబ్బందికరంగా ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. ప్రజలు ద్విచక్ర వాహనదారులు ఈ రెండు రోడ్ల వెంబడి ప్రయాణించాలంటే ఎంత ఇబ్బందికరమో అధికారులు అర్థం చేసుకోవాలి. ఈ రహదారిని వదిలి మరొకదారి గుండా ప్రయాణం చేయాలంటే బిఎస్ఆర్ సెంటర్ నుంచి రావాల్సిన పరిస్థితిలో ఉన్నాయి ఇది చాలా వ్యయ ప్రయాసలతో కూడిన అంశంగా ఉంది. కేవలం రూ.2లక్షల వ్యయంతో ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. అధికారులు ఆత్మకూరు పురపాలక సంఘ పాలకవర్గం ఈ రహదారిని గమనించి సత్వరమే ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని ఆత్మకూరు పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఎవరో గుర్తు తెలియని దాతలు ఒక అరకట్ట సిమెంటు ఒక కట్ట ఇసుక తోటి ద్విచక్ర వాహనాలు మాత్రం పోయేందుకు వీలుగా ఈ అరడుగు వ్యత్యాసాన్ని పూడ్చిన పరిస్థితి ఉంది. అధికారు సత్వరమే చర్యలు తీసుకోవాలి.



సరుకులు అందజేస్తున్న దృశ్యం

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి
డి.ఆర్. సేవాసమితి ఆధ్వర్యంలో 65మంది వృద్ధులకు సుమారు రూ.65వేలు విలువైన బియ్యం, నిత్యావసర వస్తువులు, చేతి ఖర్చుకు నగదులను వితరణగా అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎస్.కె.ఫయాజ్ బాషా పాల్గొని, నిత్యావసరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దొడ్ల వినయ్‌కుమార్ రెడ్డి, విద్యాధర్ కుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో డి.ఆర్. సేవాసమితి వృద్ధులకు చేస్తున్న సేవలను కొనియాడారు. ఇక్కడి వృద్ధులకు అవసరమైన వైద్య సేవలను తాను అందించగలనని హామీనిచ్చారు. కార్యక్రమంలో డి.ఆర్. సేవాసమితి బాధ్యులు, విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయకుమార్ రెడ్డి, సమితి సభ్యులు నల్లూరి రామకృష్ణ ప్రసాద్, సతీష్ సింగ్, జెబి కళాశాల విద్యార్థులు, పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-సంగం
సంగంలోని శ్రీ కామాక్షి దేవి సమేతా సంగమేశ్వర స్వామి ఆలయంలో శ్రీ లక్ష్య సంఖ్య బిల్వార్చన మహోత్సవాన్ని ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారికి గణపతి పూజ, స్వస్తి వాచకం, మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేక చేశారు. అనంతరం అత్యంత వైభవంగా బిల్వార్చన కార్యక్రమాన్ని వేద పండితుల వేదమంత్రాలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

గండిపాళెంలో గ్రామసభ



ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధి గండిపాళెం గ్రామంలో పంచాయతీ సెక్రటరీ నాగూర్‌బీ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు మౌలిక వసతులపై వార్డు మెంబర్లు గ్రామ ప్రజలతో సమీక్షించారు. ముఖ్యఅతిథిగా మండల ఉపాధ్యక్షులు ఎంపిటిసి గుండుపల్లి మాలకొండయ్య, సర్పంచ్ గొల్లపల్లి కల్పన పాల్గొన్నారు. గ్రామంలో జరగాల్సిన పలు మౌలిక వసతులు వీధిలైట్లపై సమీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామం లో ప్రజా సమస్యలను పరిష్కరిస్తు ప్రధానమైన వీధిలైట్లు పారిశుధ్యం సమస్యను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో వార్డుమెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



శిక్షణ శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి-కోవూరు
కర్నూలులో జరిగే 50వ అంతర్ జిల్లాల బాల బాలికల కబడ్డీ పోటీలకు ఎంపికైన ఉమ్మడి నెల్లూరు జిల్లా బాలుర కబడ్డీ జట్టుకు కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణంలో శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గత రెండురోజులుగా శిక్షణా శిబిరం ముమ్మరంగా జరుగుతుందని తెలిపారు. ఇక్కడ శిక్షణ పొందిన జట్టు జనవరి 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు కర్నూలు జరిగే పోటీలలో పాల్గొంటారని తెలిపారు. శిక్షణా శిబిరాన్ని బి.లక్ష్మీకాంతం, కె.కొండలరావు, మునిచంద్ర నిర్వహించారు.

క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-సంగం



దుత్తలూరులో జరిగిన సీడ్స్ జిల్లాస్థాయి క్విజ్ పోటీలలో సంగం జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులు రెండో స్థానం సాధించారు. సీడ్స్ సంస్థ వారి నుండి రెండో బహుమతి రూ.15వేల చెక్కును ప్రధానోపాధ్యాయులు బుజ్జయ్య, విద్యార్థులు అందుకున్నారు. అనంతరం విద్యార్థులను హెచ్‌ఎం బుజ్జయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

నషా ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని స్పార్క్ సిటీ ఎదురుగా జెపిఆర్ గ్రూప్స్ హోటల్స్ వారి నూతన బ్రాంచ్ నషా ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ఆదివారం సిఐ గంగాధర్, ఎస్ఐ జిలాని ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు సిఐ, ఎస్ఐలకు ధన్యవాదాలు తెలుపుతూ వారిని సత్కరించారు. హోటల్ ప్రారంభించిన అనంతరం సిఐ గంగాధర్ మాట్లాడుతూ హోటల్‌కు వచ్చే పట్టణవాసులకు రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని నాణ్యతలో ఎటువంటి తేడా లేకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా హోటల్ నిర్వహణ చేసుకోవాలని సూచించారు. రెస్టారెంట్ ప్రారంభం ప్రారంభ సందర్భంగా తమ హోటల్‌లో భోజనం చేసే వారికి టోకన్స్ అందించి ప్రతి ఆదివారం లక్కీ డ్రిప్ డ్రా తీసి ఖాతాదారులకు టివి, వాషింగ్ మిషన్, గోల్డ్ కాయిన్స్ లాంటి వివిధ రకాల బహుమతులను అందిస్తామని తెలియజేశారు.